సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గురువారం 01, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# ఖమ్మం ఎంపీ రేసులో మల్లు నందిని

5 లో..

మెజారిటీ పార్టీ నేతల మద్దతు ఆమెకే..



మధిర సూర్య (మేజర్ న్యూస్)
ఖమ్మం ఎంపీ టికెట్ రేసులో కాంగ్రెస్ సీనియర్ నేత, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని బరిలోకి దిగబోతున్నారు.

# నేటి నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు



- పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )
-నేటి నుండి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో పాటు ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 1వ తేది నుండి 15వ తేదీ వరకు జరుగనున్న ప్రాక్టికల్ పరీక్షలు ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు చెప్పారు.



2 లో..

# పాలన పరుగు పెట్టాలి..!

- అధికారులు మొద్దు నిద్రను వీడాలి
- ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా దృష్టి సారించాలి
- లబ్ధి చేకూరలేదని ఫిర్యాదు అందితే అధికారులే బాధ్యులను చేస్తాం
- రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 59, 60,1వ డివిజన్లలో ఆకస్మిక పర్యటన
- బైక్ పై కలియతిరుగుతూ సమస్యల పరిశీలన



5 లో..

## శ్రీ భవాని నర్సింగ్ హోమ్‌లో అరుదైన ఆపరేషన్

-గర్భసంచిలో ఉన్న భారీ గడ్డలను తొలగించిన వైద్యులు శాంతన్....





3 లో..

# యూనియన్ బ్యాంకు ఎదుట పెళ్లు బికిన రైతుల ఆగ్రహం

- యూనియన్ బ్యాంక్ ఎదుట రైతుల ఆక్రందనలు
- దళారిలను ఆశ్రయించిన రైతులకు లోన్లు ఇచ్చిన వైనం అంటున్న రైతులు
- పట్టణ సిఐ టి. కరుణాకర్ జోక్యంతో సద్దుమణిగిన రైతుల అలజడి



2 లో..

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)
- పంట పొలాలకు లోన్ల విషయమై నెలల తరబడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చుట్టూ తిరుగుతున్న ఇల్లందు మండలములోని వివిధ గ్రామ పంచాయతీలోని వందలాది మంది రైతులు బ్యాంక్ ఎదుట అలజడి సృష్టించారు.

## మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలి

- తల్లిదండ్రులు పిల్లల్లో నైపుణ్యాన్ని గుర్తించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



2 లో..

## ఒక్కరోజే సర్పంచుల పాలన

-నేటితో ముగుస్తున్న పంచాయితీ పాలకవర్గ పదవీకాలం
-సర్పంచుల నుండి డిజిటల్ కీ, రికార్డులు స్వాధీనం చేసుకోవాలి
-కార్యదర్శులను ఆదేశించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

## ఒక్కరోజే సర్పంచుల పాలన



కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )–ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గ్రామ పంచాయతీల పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నందున పంచాయతి కార్యదర్శులు సర్పంచుల నుండి డిజిటల్ కి, రికార్డులు స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి యంపిడిఓలు, యంపిఓలతో గ్రామ పంచాయతిల పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నందున పంచాయతీరి రికార్డులు, డిజిటల్ కీ స్వాధీనం తదితర అంశాలపై టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం 5 గంటలకు పంచాయతీ పాలక వర్గ పదవీ కాలం ముగుస్తున్నందున జిల్లాలోని 481 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల నియామకానికి కసరత్తు ప్రక్రియ జరుగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు చేపట్టనున్నామని, ఇట్టి ప్రక్రియ గురువారం వరకు పూర్తవుతుందని చెప్పారు. ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పంచాయతీ కార్యదర్శులు సర్పంచుల నుండి రికార్డులు, డిజిటల్ కీ స్వాధీనం చేసుకున్న అంశంపై యంపిడిఓలు, యంపిఓలు నివేదికలు అందచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పి సిఈఓ విద్యాలత, మండల ప్రత్యేక అధికారులు, యంపిడిఓలు, యంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ కష్టకాలంలో జెండా మోసిన వారికి వైస్ ప్రెసిడెంట్ ఇవ్వండి

**–ఐఎన్టీయూసీ ఇల్లందు బ్రాంచ్ మాజీ ఉపాధ్యక్షుని ఆవేదన**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–గత సంవత్సర కాలంగా ఐ ఎన్ టి యు సి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న తనను అకారణంగా తొలగించి నిన్న, మొన్న వచ్చిన అర్హత లేని ఒక వ్యక్తికి పదవిని కట్టబెట్టడం సమంజసం కాదని లింగాల జగన్నాథం తన ఆవేదన వెలుగక్కారు. నేర చరిత్ర గల సదరు వ్యక్తి ని గురించి విచారణ జరపకుండా పదవిని అంటగట్టడం ఆవేదన లి లో గురిచేసిందని అన్నారు. సివిల్ విభాగంలో పనిచేస్తూ స్త్రీ లోళుడుగా పేరుగాంచిన ఈ వ్యక్తిపై అనేక ఫిర్యాదులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో కూడా అనేక కేసులు ఉన్నాయని, ఇలాంటి వ్యక్తిని యూనియన్ నాయకునిగా నియమిస్తే ఏమైనా పరువు ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. తాను టీబీజీకేఎస్ నుండి ఐఎన్టీయూసీ లోకి వచ్చి సంవత్సరమే అయిందని, అంతకుముందు యూనియన్ కష్ట కాలం నుండి ఇల్లందు ఐ ఎన్ టి సి కార్యాలయాన్ని కాపాడుకుంటున్న కొండూరి చిన్న, మహబూబ్, కన్నయ్య, అన్వర్ లాంటి సీనియర్ నాయకులకు యూనియన్ పదవిని ఇచ్చిఉంటే సంతోషించేవాడినని అన్నారు. ఐ ఎన్ టి సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తనపై కక్ష కట్టి పదవిని సదరు వ్యక్తికి ఇచ్చారని, ఇటీవల జనక్ ప్రసాద్ తనను రూ.20 వేలు పంపమని అడిగాడని, అయితే తన వద్ద డబ్బు లేదని, యూనియన్ అభివృద్ధి కోసం తన సొంత డబ్బునే ఖర్చు చేస్తున్నానని చెప్పి నప్పటి నుండి తనపై కక్షపెంచుకొని పదవి నుంచి తొలగించాడని ఆయన ఆరోపించారు. నప్పటి నుండి తనపై కక్షపెంచుకొని పదవి నుంచి తొలగించాడని ఆయన ఆరోపించారు.




## నేటి నుండి ఇంటర్ పరీక్షలు

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలు నిర్వాహణకు జిల్లాలో 61 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షలు నిర్వహణ తీరు పర్యవేక్షణకు ముగ్గురు సభ్యులతో జిల్లా పరీక్షల కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కమిటిలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనా రాణి కన్వీనర్ గాను, మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్డీ యూసఫ్, అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పనిచేయుచున్న సుధాకర్ రెడ్డి సభ్యులుగా ఉన్నట్లు ఆమె తెలిపారు. మొదటి సంవత్సరంలో 2433 మంది ఓకేషనల్ విద్యార్థులు, ద్వితీయ ఇంటర్ విద్యార్థులు 5893 మంది, అలాగే రెండవ సంవత్సరం ఓకేషనల్ విద్యార్థులు 1935 మంది హాజరవుతున్నట్లు చెప్పారు.ఇంటర్ మొదటి సంవత్సరం అన్ని గ్రూపుల విద్యార్థులకు 16వ తేదీన ఆంగ్లంలో ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని ఆమె చెప్పారు. విద్యార్థులు చదివే కళాశాలల్లోనే ఆంగ్ల ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని, విద్యార్థులతో ఆంగ్లంలో మాట్లాడించడం, చదివించడం లాంటివి ఉంటాయని చెప్పారు.ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్షను ఫిబ్రవరి 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని చెప్పారు. –విద్యార్థులు చదివే కళాశాలల్లోనే ఇవి ఉంటాయి.2023–24 విద్యా సంవత్సరాని కంటే ముందు ఇంటర్ లో చేరిన పాత విద్యార్థులకు నైతికత, మానవీయ విలువల పరీక్ష ఫిబ్రవరి 17వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుపుతారని చెప్పారు. విద్యార్థులు చదువుతున్న కళాశాలల్లోనే నిర్వహిస్తామన్నారు. పరిక్షలంటే ఒత్తిడి, భయం వంటి ఫోబియా ఉన్న ఉంటే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన 14416 లేదా 1800914416 అనే టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి మానసిక నిపుణుల సలహాలు, సూచనలు తీసుకునే సౌలభ్యం ప్రభుత్వం కల్పించినట్లు ఆమె చెప్పారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇది పనిచే స్తుందని, రోజంతా సైకియాట్రిస్టు అందుబాటులో ఉంటారని, విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తారని చెప్పారు. పరీక్షలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయపు సిబ్బంది బిక్షం 9704661714, శివ కుమార్ 9346913069 నంబర్లుకు కాల్ చేయొచ్చు నని చెప్పారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలు చేరుకోవాలని ఆమె సూచించారు. రవాణాకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని పంచాయతీ, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు.

## పెండింగ్ చలానాల గడువు పెంపు...




**– వాహనదారులు వినియోగించుకోవాలి**

**– సి.ఐ రవీందర్..**

అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) – పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో విధించిన గడువు జనవరి 31 ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్లపై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. బైక్, ఆటోలకు 80%, ఆర్టీసీ బస్సులకు 90%, ఇతర వాహనాలకు 60% డిస్కౌంట్ ప్రకటించిందని అశ్వాపురం సీ ఐ రవీందర్ తెలిపారు. ఈ అవకాశాన్ని వాహనదారులు వినియోగించుకోవాలని కోరారు.

## మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలి -సాబీర్ పాషా

**– తల్లిదండ్రులు పిల్లల్లో నైపుణ్యాన్ని గుర్తించాలి**



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– మన దేశ సంస్కృతికి సాంప్రదాయాలకి ,కలలకు అద్దం పట్టే విధంగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరును న్యూఢిల్లీలో వినిపించేలా కూచిపూడి నృత్యం ప్రదర్శించిన కళాకారులకు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.బుధవారం కొత్తగూడెం క్లబ్ లో రిపబ్లిక్ డే సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన కర్తవ్యాపత్ లో పాల్గొని తిరిగి వచ్చిన నృత్య కళాకారులకు స్వాగతం పలుకుతూ సీతాలక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా వారు సీతలక్ష్మీ ప్రసాద్ ను సన్మానించి నృత్య కళాకారుల ఉద్దేశిస్తూ మాట్లాడుతూ కూచిపూడి నృత్యాన్ని మరింత ప్రాచుర్యం తీసుకొచ్చే విధంగా వారికి మేము ఎప్పుడు దోహదపడతామని, పరిగెడుతున్న కాలంతో పాటు మన దేశ సంస్కృతిని సాంప్రదాయాన్ని గౌరవిస్తూ ఇప్పుడున్నటువంటి జనరేషన్లో వారి తల్లిదండ్రులు వారి పిల్లలలో నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలన్నారు .అదే విధంగా కూచిపూడి వేదికగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వారికి కుచిపుడి ని నేర్పిస్తున్న సీతలక్ష్మి ని అభినందించారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు బలోత్సవ్ నిర్మాత డాక్టర్ రమేష్ బాబు , సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కవిత నాయుడు , డాక్టర్ మాలతి , ఎక్స్ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ రావు , వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు ఎదుట పెళ్లు బికిన రైతుల ఆగ్రహం

ఆక్రందనల పర్వానికి లోనయ్యారు. తమ పట్టా భూముల పత్రాలను,బ్యాంకు పుస్తకాలను చూపిస్తూ లోన్లు ఇవ్వకుండా బ్యాంక్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోయారు. దళారుల ను ఆశ్రయించిన రైతులకు బ్యాంకు మేనేజర్ పంట పొలాల లోన్లు అందజేశారని విమర్శించారు.ఆరు నెలల క్రితం మండలంలోని తమ పోచారం గ్రామంలో కి బ్యాంక్ అధికారులు వచ్చి పంట పొలాలకు లోన్ లు ఇస్తామని అన్ని రకాల భూ హక్కు పత్రాల జిరాక్సు తీసుకున్నారని, దరఖాస్తులు నింపి ఇచ్చామని మూడు నుండి ఆరు నెలలు గడిచినప్పటికీ లోన్లు ఇవ్వకుండా బ్యాంకు చుట్టూ తిప్పిస్తే పంటలు ఎప్పుడు వేయాలని ఎప్పుడు పెట్టుబడును వస్తాయని, రైతులు ప్రశ్నించారు. యూనియన్ బ్యాంక్ ఎదుట రైతులు ప్రధాన రహదారి పై గుమిగుడుతూ పరిస్థితి విషమిస్తున్న దశలో పట్టణ సిఐ టి కరుణాకర్ పోలీస్ బందోబస్తు తో యూనియన్ బ్యాంకు చేరుకొని మేజర్ తో మాట్లాడి లోన్లు కోసం వచ్చిన రైతులకు టోకెన్లు ఇచ్చి క్రమ పద్ధతిలో పంటపొలాల లోన్ లు అందజేయాలని సూచించడంతో అందుకు అంగీకరించిన మేనేజర్ సిఐ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ రైతులతో మాట్లాడారు. పంట లోన్ల కోసం దరఖాస్తు చేసే రైతులు తమ దరఖాస్తులను పూర్తిగా నింపి ఇచ్చినట్లయితే టోకెన్లు ఇస్తామని టోకెన్ల వారిగా లోన్లను అందజేస్తామని రోజుకు ఐదారు మాత్రమే ఇవ్వగలమని, ఇప్పటివరకు 2000 వేల ధరకాస్తులు వచ్చాయని అందులో ఇప్పటివరకు 900 మంది రైతులకు లోన్లను అందజేసే మని పేర్కొన్నారు. రైతులందరికీ ప్రభుత్వనియమ నిబంధ నల మేరకు లోన్లు అందజేయబడతాయని యూనియన్ బ్యాంకు మేనేజర్ హామీ ఇవ్వడంతో రైతుల అలజడి సద్దుమణిగింది.



# 16న జరిగే సమ్మె ను కార్మికులు జయప్రదం చేయండి.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26,000/– చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 16న జరిగే సమ్మె నోటీస్ ను బుధవారం కోయగూడెం ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు. కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు పరచాలని,రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ,పారిశ్రామిక సమ్మె ను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, గుగులోత్ రాంచందర్ ,డి ప్రసాద్ ,కుంజ రమేష్, నెల్లూరీ నాగేశ్వరరావు లుపిలుపునిచ్చారు. కోయగూడెం సింగరేణి ప్రాజెక్టు కార్యాలయంలో పిఓ ప్రహ్లాదుకు, ఎల్ ఎస్ ఎన్ ఓబి యాజమాన్యం రాజమోహన్ రెడ్డి కు సమ్మె నోటి స్ అందజేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నరైతు, కార్మిక, ప్రజావ్యతి రేక విధానాలను నిరసనిస్తూ జరిగే పోరాటంలో సింగరేణి కాంట్రాక్ట కార్మికులు ఐక్యంగా సాధించాలన్నారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని విచ్ఛిన్నం చేసి, ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను తిప్పి కొట్టాలని,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు .హైపవర్ కమిటీ వేతనాలు,జీవో నెంబర్ 22 ప్రకారం కనీస వేతనాలను అమలు చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాపిత ఒక్కరోజు సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాయం వెంకన్న, కోటిలింగం, రామ్ కుమార్, సైదులు, శేఖర్, వేణు, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) మండల కేంద్రంలోని మోడల్ కాలనీలో జరిగిన సయ్యద్ వలి దంపతుల కుమారుడు పుట్టినరోజు వేడుకలలో మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు పాల్గొని పుట్టినరోజు వేడుక జరుపుకుంటున్న చిన్నారిని ఆశీర్వదించారు ఈ సందర్భంగా వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరిని పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, యార్లగడ్డ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, జంగాల సర్వేశ్వరరావు, మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భవాని నర్సింగ్ హెూమ్‌లో అరుదైన ఆపరేషన్

**–గర్భసంచిలో ఉన్న భారీ గడ్డలను తొలగించిన వైద్యులు శాంతన్....**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –అత్యంత నూతన పరికరాలతో ప్రజలకు చికిత్సను అందిస్తూ చికిత్సలకు, ఆపరేషన్లకు దూరప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా మండలంలో ఉన్న మారుమూల పల్లె గ్రామాల ప్రజలకు సైతం వైద్య సేవలు అందిస్తూ , ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీ భవాని నర్సింగ్ హెూమ్ వైద్యులు శాంతన్ ను పలువురు పట్టణవాసులు అభినందిస్తున్నారు ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం సంగారావుపేట గ్రామానికి చెందిన ఆళ్ళ మంగ అనే 40 సంవత్సరాల మహిళకు అరుదైన ఆపరేషన్ ను చేసి గర్భసంచిలో ఉన్న సుమారు 5 కేజీల గడ్డను శ్రీ భవానీ నర్సింగ్ హెూమ్, వైద్యులు శాంతన్ తొలగించారు మూడు సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతున్న మహిళ పలుమార్లు వేరే వైద్యుల వద్ద పరీక్షలు నిర్వహించి చికిత్స చేయించుకున్నప్పటికీ సమస్య అలాగే ఉండటం చేత పట్టణంలో ఉన్న శ్రీ భవాని నర్సింగ్ హెూమ్ వైద్యులు శాంతన్ వద్ద వైద్య పరీక్షలు నిర్వహించగా గర్భసంచిలో గడ్డలు ఉన్నట్లు వైద్యులు శాంతన్ తెలిపారు వేరే పట్టణాల కంటే అతి తక్కువ ఖర్చులో పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసి గర్భసంచి తో పాటు గడ్డలను తొలగించారు ఈ దిశలో పేదరికంలో ఉన్న రోగికి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ నిర్వహించి సమస్యను పరిష్కరించిన శ్రీ భవాని నర్సింగ్ హెూమ్ వైద్యులు శాంతన్ సేవలను రోగి బంధువులు, పట్టణవాసులు అభినందిస్తున్నారు రోగులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇటీవల స్కానింగ్ సేవలను ఏర్పాటు చేసి వైద్య సేవలను విస్తరింప చేస్తున్న శ్రీ భవాని నర్సింగ్ హెూమ్ వైద్యులు శాంతన్ నర్సింగ్ హెూమ్ సిబ్బంది అభినందనీయులు.

# కో-ఆపరేటివ్ చైర్మన్ పదవికి రాజీనామా



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –కో–ఆపరేటివ్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రావు జోగేశ్వరరావు మంగళవారం తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు ఈ సందర్భంగా స్థానిక కో–ఆపరేటివ్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రావు జోగేశ్వరరావు పదవి బాధ్యతలు స్వీకరించి నాలుగు సంవత్సరాలు



గడిచినప్పటికీ కొన్ని రాజకీయ ఒత్తిడిల వల్ల ఆయన రాజీనామా చేయడం జరుగుతుందని ఆరోపించారు రాజకీయాలలో పదవులు ఉండటం పోవడం సహజమని విలువలతో కూడిన రాజకీయాలు చేస్తే మనుగడ ఉంటుందని అన్నారు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి రావు జోగేశ్వరరావు పలు రకాల సేవలను అందించారని సరైన సమయంలో మంచి నిర్ణయం తీసుకొని చైర్మన్ పదవికి రాజీనామా చేయడం పట్ల.. రావు... ను అభినందించారు ఈ క్రమంలోనే రావు జోగేశ్వరరావు మాట్లాడుతూ ఆయన బాధ్యతలు చేపట్టిన సమయంలో 11 కోట్ల 43 లక్షల ఉన్న టార్న్ వర్ ను ఇప్పుడు 15 కోట్ల 18 లక్షల వరకు పెరిగిందని అన్నారు రైతులకు ఇచ్చిన ఎరువులు విత్తనాలు మరియు ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా 22 కోట్ల పది లక్షల రూపాయలు వ్యాపారం జరిగిందని అన్నారు ఈ వ్యాపారం నిమిత్తం కోపరేటివ్ సంఘానికి 32 లక్షల 81,000 కమిషన్ వచ్చిందని తెలిపారు రుణమాఫీ ద్వారా సంఘంలో 1303 మందికి ఆరు విడతలుగా రెండు కోట్ల 77 లక్షల 54,85 రూపాయలు మాఫీ అయ్యాయని తెలిపారు ఈ దిశలోనే సొసైటీని మరింత పురోగతి సాధించేలా వ్యక్తం చేశారు రాజీనామా లేఖను డిసిసిబి సీఈఓ కు అందజేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, బీఆర్ఎస్ మండల నాయకులు దారా యుగంధర్, బీ ఆర్ యస్ మండల నాయకులు జలగం వాసు బాబు, మందలపల్లి ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు షేక్ బుడే, మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాసరావు, ఉద్యమ నాయకురాలు తూత నాగమణి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, మండల నాయకులు సోయం వీరభద్రం, వడ్లగూడెం ఉప సర్పంచ్ తూత రామకృష్ణ, మాజీ సర్పంచ్ బత్తిన తిరుపతిరావు, పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ బ్యాంకు పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి : మేనేజర్ కిరణ్

**– ప్రభుత్వ రంగ బ్యాంకులతో ఖాతాదారులకు పూర్తి ఆర్థిక భరోసా.**



పినపాక సూర్య (మేజర్ న్యూస్)–పినపాక మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ ఆవరణలో ఖాతాదారుల ఆర్థిక అక్షరాస్యతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కళాకారులు ఎడవల్లి వెంకటేశ్వరరావు వారిచే మ్యాజిక్ షో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఖాతాదారులు పాటించవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఉన్న పథకాల గురించి బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు నగదు రహిత లావాదేవీల కై రూపే కార్డును అందించడం జరుగుతుందని దీని ద్వారా లావాదేవీలు నిర్వహించే ఖాతాదారులకు ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగితే లక్ష రూపాయల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉందని, రెండు తెలుగు రాష్ట్రాలలో ఎనిమిది వందల పైచిలుకు శాఖలు కలిగి ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకు ఏపీజీవీబీ అని ,కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాలను ఖాతాదారులు ఉపయోగించుకోవాలని సూచించారు .ప్రైవేటు సంస్థల మాయ మాటలను నమ్మి మోసపోకుండా పూర్తి భద్రతతో భరోసా కల్పించే ప్రభుత్వ రంగ బ్యాంకులలో తమ అమూల్యమైన నగదును పొదుపు చేసి తమ కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించడమే కాకుండా భవిష్యత్తులో ఎదురయ్యే ఆర్థిక అవసరాలను ఆనందంగా తీర్చుకునే అద్భుత అవకాశం ఉంటుందని అన్నారు. ఏపీజీవీబీ బ్యాంకుల ద్వారా వ్యవసాయ, వ్యాపార ,డ్వాక్రా లోన్లను అతి తక్కువ వడ్డీకి తీసుకొని ఖాతాదారులందరూ ఆర్థికంగా ఎదగాలని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని ఖాతాదారులను కోరారు.

# నర్సరీల పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

**– ఎంపీడీవో చంద్రశేఖర్**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–గ్రామాల్లో నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సెక్రటరీలను ఆదేశించారు. మండలంలోని టీ కొత్తగూడెం, దుగినేపల్లి, చెగర్శల, జనంపేట గ్రామాలలో ఏర్పాటుచేసిన నర్సరీ లను స్థానిక సెక్రటరీలతో కలిసి సందర్శించారు. నర్సరీలో ఏయే మొక్కలు పెంచుతున్నారో పరిశీలించారు. మొక్కలకు ఎప్పటికప్పుడు నీళ్లు పోస్తూ ఏపుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిచ్చిమొక్కలు పెరిగితే వెంటనే తొలగించాలని, వాచర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నర్సరీలపై షెడ్‌నెట్లను మొక్కలకు గాలి తగిలేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామానికి కేటాయించిన మొక్కలు టార్గెట్ ప్రకారం మొక్కలు పెంచాలని ఆదేశించారు. విత్తనాలను కొనుగోలు చేసి పూర్తిస్థాయిలో నర్సరీలో నాటాలన్నారు. నిర్దేశించిన విధంగా మొక్కలను సిద్ధం చేయాలన్నారు. మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో పూర్తి కావాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఏపీవో వీరభద్ర స్వామి, సెక్రటరీలు అనూష, నాగిణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మరోసారి మోడీ ప్రభుత్వం - మాజీ ఎంఎల్ సి రామచందర్ రావు

**రాబోవుఎంఎల్ సి ఎన్నికల్లో విజయం మాదే- జిల్లా అధ్యక్షులు కెవి రంగా కిరణ్ -కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల అమలుపై ప్రజలకు నమ్మకం పోయింది**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, వారి పట్ల ప్రజల్లో నమ్మకం పోయిందని మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అధ్యక్షతన జరిగిన నల్గొండ, ఖమ్మం ,వరంగల్ ఎం ఎల్ సి ఎన్నికల ఓటరు నమోదు అవహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని అన్నారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ,మేడిగడ్డ ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని దానిపై సిబిఐ విచారణ కోరాలని డిమాండ్ చేసారని, కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఉసే లేదని దుయ్యబట్టారు.దీన్ని



బట్టి చూస్తే టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ కాపాడే ప్రయత్నం చేస్తుందని అన్నారు.తెలంగాణ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నల్గొండ వరంగల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలవడానికి మంచి వాతావరణం ఉందని అన్నారు. .ఆ దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. రామ భక్తుల సౌకర్యార్థం అయోధ్య బాలరాముని దర్శించు కొనేందుకు కేంద్ర ప్రభుత్వం, భారతీయ రైల్వే సంయుక్తంగా ఆస్థా పేరుతో స్పెషల్ ట్రైన్లు ఫిబ్రవరి ఐదు నుండి మార్చి 5 వరకు నడుపుతుందను అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి



10 నుండి రాష్ట్రవ్యాప్తంగా విజయ సంకల్ప యాత్ర పేరుతో బస్సు యాత్రలు నిర్వహించి పార్లమెంటు వారిగా ప్రజలను కలుసుకొనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, అసెంబ్లీ కన్వీనర్లు, కో కన్వీనర్లు వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా పదాధికారులు , వివిధ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-భారత గ్రామీణ బంధుతో మోడీ గద్దె దిగడం ఖాయం..**
**-సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్.**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-ఒకవైపు కార్మికుల హక్కులను చట్టాలను తుంగలోకి తొక్కుతూ మరోవైపు రైతులను వ్యవసాయ కార్మికులను వ్యతిరేక చట్టాలను రూపొందిస్తూ ప్రజా వ్యతిరేక పాలనను అవలంబిస్తున్న నరేంద్ర మోడీని గద్దె దింపేందుకు కార్మికులు కర్షకులు ఐక్యంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంధును విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు పట్టణంలోని చందర్రావు భవనంలో జరిగిన సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం విస్తృస్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు మతం అనే మత్తుమందు చల్లి నరేంద్ర మోడీ పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. కనీస వేతనం అమలు కోసం



కార్మికులకు సామాజిక భద్రత కోసం అదేవిధంగా రైతులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను కార్మికులు కర్షకులు కలిసి విజయవంతం చేయాలని కోరారు. గతంలో రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీకి బుద్ధి చెప్పే లాగా రైతులందరూ ఐక్యంగా ఉద్యమించి మోడీ మెడలు వంచిన విషయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పదార్థానికి జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మిక చట్టాలను దొంగలకు తొక్కి బిజెపి ప్రభుత్వానికి గద్దె దింపితినే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎంతోమంది కార్మికులు ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న 8 గంటల పని విధానం కూడా బిజెపి సర్కార్ కాల రాయాలని చూస్తుందని భవిష్యత్తులో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేసేందుకు సిఐటియు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గడ్డం స్వామి సిఐటియు నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు బండారు శరత్ బాబు సంతోష్ కుమార్ మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి సీతాలక్ష్మి ఉస్తేల జ్యోతి గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీను సిఐటియు నాయకులు నాగరాజు రాయల రాములు అజయ్ కుమార్ రామకృష్ణ రవి విద్య కుమారి రాము కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొరడా శ్రీనివాసరావు ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు బొబ్బిలి పవన్ కళ్యాణ్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేస్తున్నా బల్మూర్ వెంకట్‌ను ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు బొబ్బిలి పవన్ కళ్యాణ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలతో శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి చదువుకుంటూనే ఒక విద్యార్థి నేతగా ప్రస్థానం మొదలు పెట్టి ఎన్ ఎస్ యు ఐ రాష్ట అధ్యక్షుడిగా గుర్తింపు తెచ్చుకోవడం ఆనందకరమని అన్నారు. విద్యార్థి నేతగా ఉన్నపుడు ఎన్నో పోరాటాలు ఎన్నో ఉద్యమాల్లో పాల్గోని విద్యార్థుల పక్షానా నిలబడి విద్యార్థుల సమస్యల కోసం అధికారంలో ఉన్నా ప్రభుత్వాలతో కొట్లాడినటువంటి వ్యక్తి అని గత ప్రభుత్వం ఎన్నో కేసులు పెట్టి , పోలీసులచే అరెస్ట్ చేసి జైల్లో పెట్టిన కూడా వెనకడుగువేయని వ్యక్తి అని ఇలా ప్రశ్నించే గొంతుక విద్యార్థి నేతా బల్మూర్ వెంకట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇవ్వటం హర్షణీయమని అన్నారు. ఇది విద్యార్థి లోకానికే గర్వకారణంగా ఉందనీ అన్నారు.

## సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ ఐఎఫ్టియులో హమాలీ కార్మికులచేరిక



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఐఎఫ్ టియులో చంద్రన్న వర్గం కు సంబంధించిన ఐఎఫ్టియు రైస్ మిల్ హమాలీలు 20 మంది చేరారు.వారిని సాధారణంగా ఆహ్వానించిన పార్టీ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ,జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలిలు వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం కార్మిక ప్రజా సమస్యల పట్ల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఐఎఫ్ టి యు నిరంతరం పోరాడుతుందని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు.బుధవారం రైస్ మిల్ హమాలీలు చేరటం శుభ పరిణామం అన్నారు.కార్మికులంతా యూనియన్ ఆధ్వర్యంలో ఐక్యంగా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు పాయం వెంకన్న వేముల గురునాథం , చేరిన హమాలి కార్మికుల నాయకులు మీసాల వెంకన్న, అనబత్తుల నరేష్,గుగ్గిల కోటయ్య, వాంకుడోత్ శంకర్, కొత్త వెంకన్న,చీమల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి క్లబ్ ప్రమాణస్వీకారం





**గుండాల, సూర్య మేజర్ న్యూస్** గుండాల మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఆఫ్ గ్రీన్ఫీల్డ్ నూతన క్లబ్ పదవి ప్రమాణ స్వీకారం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ పోలిశెట్టి శివకుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుందని అన్నారు. ఇతర క్లబ్బులకు భిన్నంగా సేవే మార్గం సేవే లక్ష్యం అనే నినాదంతో లక్షలాది రూపాయల ఆర్థిక సహాయంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా క్లబ్బులను విస్తరించి సమాజ సేవలో ముందుంటుందన్నారు. మారుమూల ప్రాంతమైన గుండాల్లో కూడా నూతన క్లబ్ ఏర్పాటు చేసుకొని ఘనంగా ప్రమాణస్వీకారంతోపాటు కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలతో పాటు అనేక పథకాలు ఏర్పాటు చేసి నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తుంది అన్నారు. దినదిన వర్తమానంగా వాసవి క్లబ్బులు గ్రామ గ్రామాన వెలుస్తూ సమాజ సేవ చేస్తూ ముందుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వాసవి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మానాల వెంకటేశ్వర్లు, అనుమోలు వెంకటేశ్వరరావు, పుల్లఖండం ఉపేందర్ తోపాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరిలకు టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) -మణుగూరులోని డీవీ రాయల్ ఫంక్షన్ హాల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ నాయకులు వాసిరెడ్డి చలపతి అధ్యక్షతన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యలను టి ఎన్ టి యూ సి రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఐటీసీ టీఎన్టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ శాలువా కప్పి సత్కరించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇరువురు శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు కార్యక్రమంలో టీడీపీ బూర్గంపహాడ్, మణుగూరు, పినపాక, కరకగూడెం, గుండాల మండలాల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, దొడ్డి కృష్ణ, తోట వెంకటేశ్వర్లు, కమలాకర్, తోలెం సాంబయ్య, అశ్వాపురం మండల కార్యదర్శి శివయ్య, టీఎన్టీయూసీ నాయకులు కరి రాజేంద్రప్రసాద్, జీవన్ రెడ్డి సంజీవరావు, చలపతి, నాగూర్ వలీ, బెల్లంకొండ భాస్కర్, పత్తి కోటిరెడ్డిలు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రేసులో మల్లు నందిని





అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తమవుతోంది. అధిష్టానం ఖమ్మం లోక్‌సభ సీటు కోసం అన్వేషిస్తోంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థులకే టిక్కెట్ ఇవ్వాలని పార్టీ నేతలు అంటున్నారు. ఖమ్మం ఎంపీ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాలుగు, సీపీఐ మద్దతుతో ఒకటి గెలుపొందింది. ఐదు నియోజకవర్గాలకు చెందిన నాయకులు నందిని మల్లు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గట్టిగా మొగ్గు చూపుతున్నారు.ఆమెకు టికెట్ ప్రకటించాలని పార్టీ హైకమాండ్‌ను కూడా కోరుతున్నారు. మధిర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించింది నందిని మల్లు. ఆమె భర్త ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ప్రచారం చేసి గత నాలుగు ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్‌ను గెలిపించి భారీ మెజారిటీ వచ్చేలా చేసింది. నియోజకవర్గంలో అన్ని కార్యక్రమాలు తన భర్త తరపున ఆమె చూసుకున్నారు.

సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తన భర్తతో కలిసి 'మహా పాదయాత్ర'లో పాల్గొన్నారు. ఆమె స్థాపించిన అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో ప్రజా సేవల్లో కూడా నిమగ్నమై ఉన్నారు. ఆమె అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమయ్యారు. నియోజకవర్గాల్లో ఆమె పర్యటనలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వివిధ నియోజకవర్గాల్లోని మెజారిటీ పార్టీ నేతలు ఆమెకు మద్దతు పలుకుతున్నారు

**కాంగ్రెస్ పార్టీలో వివిధ సీనియర్ నాయకుల అభిప్రాయం**

ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తన భర్తతో కలిసి 'మహా పాదయాత్ర'లో పాల్గొన్న మల్లు నందిని విక్రమార్క కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థికి సరైన వ్యక్తి .......(సైదేల్లిపురం, సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు)

# పాలన పరుగు పెట్టాలి..!









**ఖమ్మం సూర్య బ్యూరో** పాలన పరుగులు పెట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అడుగులు ముందుకు వేస్తున్నారు. ప్రధానంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో తరచూ ఆకస్మిక పర్యటనలు చేస్తూ ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 59వ డివిజన్ దానవాయిగూడెం, 60వ డివిజన్ రామన్నపేట, ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంలో బుధవారం ఉదయం 06.45 నిమిషాల నుంచి అకస్మాత్తు పర్యటన చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి ద్విచక్రవాహనంపై ఆ డివిజన్లన్నీ కలియతిరిగారు. ప్రధానంగా దానవాయిగూడెం, రామన్నపేట డివిజన్లలోని డంపింగ్ యార్డు, ఇళ్లు, రోడ్ల సమస్యలను పరిశీలించారు. కైకొండాయిగూడెంలో శ్మశాన వాటిక, సెంట్రల్ లైటింగ్,డ్రెయినేజీ సమస్యలు ఉన్నాయని గుర్తించారు. వీటితో పాటు మరికొన్ని సమస్యలను స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. వీటన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్కరూ ఇబ్బందులు పడకుండా చూడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**– మంత్రి రాకతో ఉరుకులు.. పరుగులు పెట్టిన అధికారులు**

ఉదయాన్నే పై డివిజన్లలో మంత్రి పొంగులేటి పర్యటన ఉందని ఆకస్మిక సమాచారం అందడంతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో పాటు ఆయా శాఖల అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. ద్విచక్ర వాహనంపై కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి డివిజన్లలో కలియ తిరుగుతూ స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా దృష్టిసారించాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడూ తనకు ప్రభుత్వ ఫలం అందలేదని ఫిర్యాదు చేసినా దానికి అధికారుల్నే బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. మంత్రి పర్యటనతో తమ డివిజన్లలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–**

వయసు పైబడిన వీఆర్ఏ వారసులకు జీఓ 81 ప్రకారం ఉద్యోగ నియమాకాల ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్ కు 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏలు బుదవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ శాఖలో గత 40 ఏళ్ల పైబడి విధులు నిర్వహిస్తున్నామని.. వారసులకు ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం ఆరు నెలల క్రితమే జీఓ 81 విడుదల చేసిందని ఆ జీఓ ప్రకారం ఉద్యోగాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా, చిర్రా నాగేశ్వర రావు, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు తదితరులున్నారు

## లారీ దొంగలను పట్టుకున్న పోలీసులు







**ఖమ్మం సూర్య బ్యూరో** లారీ లను దొంగతనం చేసి స్క్రాప్ కు తీసుకెళ్లి సొమ్ము చేసుకునే దొంగలను సీసీఎస్, త్రీ టౌన్ పీఎస్ పోలీస్ ల జాయింట్ ఆపరేషన్ లో పట్టుకున్నట్లు టౌన్ ఏసీపీ హరికృష్ణ తెలిపారు.ఖమ్మం త్రీ టౌన్ పీఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ హరికృష్ణ,సీసీఎస్ ఏసీపీ టి.రవి తో కలిసి మాట్లాడారు.ఖమ్మం సిటీకి చెందిన తమ్మిశెట్టి విజయ్ కొత్త ఏలీషా లు ఈనెల 19న ఖమ్మం నగరంలోని నిమ్మకాయల మార్కెట్ నెహ్రూ విగ్రహం వద్ద ఆపి ఉన్న లారీని దొంగిలించారు.లారీ ఓనర్ మహమ్మద్ జహర్ పిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.బుధవారం కాల్వ ఒడ్డులో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లారితో పట్టుబడ్డట్లు తెలిపారు.పోలీసుల విచారణ లో లాస్ట్ ఇయర్ నవంబర్ 28న ఖమ్మం సిటీలో మరో లారీ ని ఇరువురు దొంగిలించినట్లు టౌన్ ఏసీపీ వెల్లడించారు.దొంగిలించిన లారీని విజయవాడకు తీసుకెళ్లి స్క్రాప్ కింద 2 లక్షలకు ఇచ్చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు ఏసీపీ తెలిపారు.ఇదే క్రమంలో దొంగిలించిన లారీని విజయవాడ తీసుకెళ్లేందుకు దొంగలు యత్నించినట్లు చెప్పారు.నిందితుల వద్ద నుంచి 3లక్షల 50 వేలు విలువ చేసే లారీని,2 లక్షల నగదును రికవరీ చేసినట్లు తెలిపారు. సమావేశంలో సిసిఎస్ సిఐ బాలాజీ నాయక్,త్రీ టౌన్ సీఐ డి.రమేష్,సీసీఎస్ ఎస్సై జె.వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఎస్.శ్రీనివాస్, కె.సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రమోషన్లు బదిలీలు వెంటనే చేపట్టాలి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

బదిలీలు వెంటనే చేపట్టి317 ఉద్యోగుల సమస్యల పరిష్కారము, పెండింగ్ డీఏలు,పిఆర్సి బకాయిలు విడుదల చేసి ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ కామేపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం నరసింహారావు, ఎస్ వెంకటేశ్వర స్వామి డిమాండ్ చేశారు. ఈరోజు పిఎస్ ముచ్చర్ల లో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఎం నరసింహారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 4 ఆదివారం జరిగే జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ విస్తృత సమావేశానికి జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి గారు హాజరవుతారు. కామేపల్లి మండలం నుండి అత్యధిక సభ్యులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరారు. మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సహాధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో సర్పంచులకు ఘన సన్మానం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈరోజు పదవీ విరమణ చేయుచున్న కామేపల్లి మండలంలో పదవీ విరమణ చేయుచున్న గ్రామపంచాయతీ సర్పంచులకు డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శాలువాలు తో సత్కరించి బొకేలతో కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని, సర్పంచుల పదవీకాలం లో బాధ్యతలు, కష్టనష్టాల గురించి బాధాతప్త హృదయంతో చర్చించుకున్నారు. సర్పంచులు పదవి లేకున్నా, ప్రజలలో నిత్యం ఉండి మా సేవల్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామాలకు సర్పంచ్ పదవి అత్యున్నతమే అయినప్పటికీ, ప్రజా సంక్షేమమే




ధ్యేయంగా పనిచేస్తున్న వారికి మళ్లీ అవకాశం రావచ్చని లేదా ఉన్నత పదవులు అలంకరించే అవకాశం ఉందని తెలిపారు, మీరంతా బాధ్యతల్ని సేవలను సక్రమంగా నిర్వర్తించారని మీరు చేసిన సేవల్ని ప్రజలు గుర్తుంచుకుంటారని , ప్రశంసించారు. ప్రజలతోనే కాకుండా వ్యక్తిగతంగా తనతో ఉన్న అనుబంధాన్ని మల్లిబాబు యాదవ్ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫక్ ఫతే మహ్మద్, ఏపూరి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, భానోత్ నర్సింహ నాయక్, రామకృష్ణ, లక్ష్మయ్య, అజ్మీర హరి, గ్రామ పంచాయతీల సర్పంచులు కోడెం సులోచన, అజ్మీర అర్జున్, భానోత్ రవి, మూడు దుర్గా జ్యోతి, లకావత్ బీమా జరుపల రామారావు, అనంత రాములు, గుగులోతు దేవి, సునీత కిన్నెర నాగయ్య, విజయ, బొడ్డు కాంతయ్య,జాటో తు లూసి,%చీ%. కళ్యాణి,ఎంపీటీసీ లు గుగులోత్ గబ్రు నాయక్, నల్లమోతు లక్ష్మయ్య, లకావత్ సునీత, ఇట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంతఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్.




వైరాసూర్యమేజర్ న్యూస్:ు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరం మండల సమావేశం పి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో దశాబ్ద కాలం పాటు రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్ కోసం న్యాయపోరాటం చేసి విజయం సాధించిన సందర్భంగా 1983 నుండి భారత దేశ వ్యాప్తంగా సెలబ్రేషన్ జరుపుకుంటున్నామని అన్నారు మండల ప్రధాన కార్యదర్శి టీవీ కృష్ణయ్య సూరి గత సంవత్సర కాలంలో జరిపికార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కృష్ణయ్య మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తారీఖున పింఛన్ ఇవ్వాలని కోరారు జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులకు అన్ని కార్పోరేట్ ఆస్పత్రిలో నగదు రహిత వైద్యం అందించాలని కోరారు జిల్లా కార్యదర్శి వేణు మాట్లాడుతూ రూ 39 రూపాయల వేతనంతో పనిచేసిన టీచర్లకు పోసినల్స్ ఇన్లేషన్ ఆంధ్రప్రదేశ్ లాగ ఇవ్వాలని కోరారు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పి ఆర్ సి కమిటీ త్వరలో ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘంతో మరియు విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులతో చర్చించి సకాలంలో నివేదికను తెప్పించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఉద్యోగుల మరియు విశ్రాంతి ఉద్యోగుల సహకారం వాళ్ళని తమ ప్రభుత్వం ఏర్పడిందని మేనిఫెస్టో తమకుచెప్పిన విషయాలను దశలవారీగా అమలు చేస్తామని అన్నారు త్వరలోనే ముఖ్యమంత్రి నాయకత్వం లో ఉద్యోగులు మరియు విశ్రాంతఉద్యోగుల సంఘం నాయకులతో సమావేశం జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తాము అన్నారు విశ్రాంత ఉద్యోగులకు తన వంతు సహకారం అందించి వైరా పెన్షన్ భవనానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తాము అన్నారు. మాజీ రాష్ట్రమార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ విశ్రాంతఉద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు.వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్, ఖమ్మం డిసిసి కమిటీ అధ్యక్షులు పూల దుర్గాప్రసాద్ వైరా ప్రసన్నకుమార్ వైరా ఎన్ టి ఓ యాలాద్రి జడ్పిటిసి కనకదుర్గ ఎస్బిఐ మేనేజర్ హనుమంతు నాయక్ మధిర మండల బాధ్యులు పి వెంకటేశ్వరావు తల్లాడ బాధ్యులు శశిభూషణ్ వైరా మండల కమిటీ సభ్యులు షేక్ వలీజాన్. ప్రసాద్. సుబ్బయ్య. శారద. అరుణ. జిల్లా కౌన్సిలర్ చల్లా కృష్ణారావు స్వామినేని వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ విజేతగా విఎం బంజర్ క్రికెట్ టీమ్

**రాజీవ్ గాంధీ ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో మారుతి లెవన్ వియ్యం బంజర్ జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఖమ్మం నగరంలో జరిగిన రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్లో మారుతి లెవెన్ జట్టు ఫైనల్ కి చేరుకుని ఖమ్మం అర్బన్ జట్టుతో ఫైనల్ లో మొదటి బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. 153 పరుగుల బరిలో దిగిన ఖమ్మం అర్బన్ జట్టుని బౌలింగ్లో విజృంభించి 17.5 ఓవర్లలో 121 పరుగులకే ఆల్ అవుట్ చేసి విజయాన్ని అందుకున్నారు. మారుతీ లెవెన్ జట్టు సభ్యుడు జె. శ్యామ్ 54 పరుగులు, బౌలింగ్లో ఉదయ్ మూడు వికెట్లు తీసి జట్టుకి విజయంలో కీలక పాత్ర పోషించారు. హాఫ్ సెంచరీ చేసిన జె శ్యామ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ప్రకటించారు. మారుతి లెవెన్ వి ఎం బంజర జట్టుకి యు. శ్రీనివాస్ (సి), రాస శ్రీను (విసి), రఫీ, వంగ రాము, శివ, ఉదయ్, ఈశ్వర్, పృధ్వి, వెంకట సాయి, రామకృష్ణ, గోదా గిరి, అయ్యప్ప, శ్యామ్, చందు, బబ్లు, సాయి, స్వర్గం భరత్, షేక్ మొజాయిద్ ( చోటు), దీపక్ గాంధీ లు ప్రాతినిధ్యం వహించారు. ఫైనల్లో విజయం సాధించిన మారుతి లెవెన్ జట్టుని పెనుబల్లి మండలం క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.



## ఇతర రాష్ట్రాల వలస కూలీలకు పోలీసులు రగ్గుల పంపిణి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి జనవరి 31)మండలంలోని ఆదివాసీ వలస కూలీలకు కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రగ్గులు పంపిణి చేశారు.మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి కారేపల్లి మండలం మాణిక్యారరాచీమలపాడు అటవీ ప్రాంతంలో మిర్చి ఎరటానికి వచ్చిన ఆదివాసి వలస కూలీలు దేరాలు వేసుకోని కుటుంబాలతో ఉంటున్నారు.మిర్చి చేనులలో చిన్న దేరాలతో ఉంటూ చలికి అవస్థలు పడుతున్న కూలీలు అవస్థలు తెలుసుకున్న కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు 50 మంది కూలీలకు రగ్గులను అందజేశారు.ఈసందర్భంగా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూస్వంత ఊరు,కుటుంబాలను వదిలి జీవనం కోసం వలస వచ్చిన ఆదివాసీలు ఇబ్బంది పడుతున్నారని వారిని ఆదుకోవటం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మాణిక్యాకం గ్రామస్తులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు మెటీరియల్ పంపిణి**

సింగరేణి మండలం మాణిక్యారం, కోమట్లగూడెం ప్రభుత్వ హైస్కూళ్లలో 10వ తరగతి విద్యార్థులకు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు చొరవతో కస్తూరి ఫౌండేషన్ బుధవారం స్టడీ మెటీరియల్ను అందజేసింది.స్టడీ మెటీరియల్ వినియోగించుకోని 10వ తరగతి విద్యార్థులు అత్యన్నత ఫలితాలు సాధించాలని ఎస్సై పుష్పాల రామారావు ఆకాంక్షించారు.



## ఇందిరమ్మ రాజ్యంలో అందరికి సంక్షేమ పథకాలు..

**అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎం ఎల్ ఏ రాందాస్ నాయక్**







కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..గత 10సమత్సరాలు సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఇందిరమ్మ రాజ్యంలో అర్హత కలిగిన అన్ని వర్గాలు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వైరా నియోజక వర్గ%శీ% ఎం ఎల్ ఏ మాలోతు.రాందాస్ నాయక్ అన్నారు.మండలంలోని చిన్నగోపతి,పెద్దగోపతిగ్రామలలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన బుధవారం ప్రారంభించారు.చిన్నగోపతి గ్రామానికి వచ్చిన ఎం ఎల్ ఏ కు ప్రజలు గణ స్వాగతంపలికారు.ఆంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం పల్లె దవాఖాన,సీసీ రోడ్లను ప్రారంభించారు.సర్పంచ్ జిల్లా.మహేష్,తడికమల్ల.దానేలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఏ మాట్లాడుతూ..గత ప్రభత్వంలో ఇబ్బందులు పడ్డ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరు గ్యారంటీ పథకాల ద్వారా అందరికి లబ్ది చేకూరుతుందన్నారు.అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమలో మాజీ ఎం ఎల్ సి పోట్ల.నాగేశ్వరావు,పువాళ్ళ. దుర్గ ప్రసాద్,ఎంపిపి గోసు.మధు,ఎంపిఓ ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ రమేష్,కార్యదర్శి భార్గవి,మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మ.రోశయ్య,ఎపిటిసి సభ్యులు ప్రసాద్,వడ్డే. రమాదేవి, నారాయణరావు, ఉపసర్పంచ్ దేరంగుల.లక్ష్మయ్య,సొసైటీ డైరెక్టర్ పోట్లపల్లి. శ్రీను,తడికమల్ల. వెంకటి,మాజీ సర్పంచ్ సవల్ల.ముత్తయ్య, గుండ్ల.కొటేశ్వరావు, అనుమోలు. కృష్ణార్జున్ రావు,విశ్వనాధం, పోట్లపల్లి. వెంకటేశ్వర్లు వార్డు నెంబర్లు కొండయ్య,వనజాక్షి, తిరపయ్య, వీరస్వామిసామాజిక కార్యకర్తలు పగడాల.నగేష్, కొట్టే.రాజశేఖర్, ఆదినారాయణ, సవల్ల. నాగేశ్వరావు,కాటయ్య, జిల్లా.మహేష్, తిరపయ్య,హణయ్య పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు యశ్వంత్ కుమార్



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఏన్కూర్ మండలం కాలనీ నాచారం గ్రామానికి చెందిన యశ్వంత్ కుమార్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. జనవరి 11 నుంచి 14 వరకు జరిగిన పోటీలలో ఖమ్మం జిల్లా జట్టు సభ్యుడైన యశ్వంత్ కుమార్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నేటి నుంచి 4 వరకు హైదరాబాద్ బాచుపల్లి లో జరిగే ఈ పోటీలలో పాల్గొంటున్నాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన యశ్వంత్ కుమార్ ను డి వై ఎస్ ఓ సునీల్ రెడ్డి, డి ఈ ఓ సోమశేఖర్ శర్మ, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు క్రిస్టఫర్ బాబు, పి టి శోభన్ అభినందించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా హద్దుమీరితే కఠినంగా వ్యవహరిస్తాం..

**రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా.. బృందాలు..**
**మార్పు లేకుంటే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ నమోదు..**
**నేర ప్రవృత్తిని వీడితే రౌడీషీట్ తొలగిస్తాం...**
**నేరప్రవృత్తిని మార్చుకోవడానికి కౌన్సిలింగ్ మంచి అవకాశం**
**ఏలాంటి నేరాలు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో వున్న పాత నేరాస్థుల రౌడీషీట్ తొలగింపు.**
**రౌడీషీటర్ల కౌన్సిలింగ్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్..**





**ఖమ్మం సూర్య బ్యూరో** శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా హద్దుమీరి ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు.ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లలో మార్పు కోసం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ కమిషనర్ కౌన్సిలింగ్ ఇచ్చి, ఒక్కొక్కరి నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎక్కడెక్కడ నివాసం ఉంటున్నారు.. ఏం పని చేసి జీవిస్తున్నారో ఆరా తీశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని పెర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తులు, రౌడీషీటర్లు, నేర స్వభావం గలవారు తమ నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, కాదని ఎవరైనా యధావిధిగా నేరాలకు పాల్పడుతున్నట్లు తేలితే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలకు పాల్పడే రౌడీషీటర్లు, రియల్టర్లపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో జరిగే నేరాల్లో ఎక్కువగా రౌడీ షీటర్లే నిందితులుగా ఉంటున్నారని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుని దాడులకు దిగుతూ.. పోలీస్ రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయడంలో భాగంగా ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు.గత కొంత కాలంగా తమ వైఖరిని మార్చుకుని ఏలాంటి నేరాలు పాల్పడకుండా, పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో వున్న పాత నేరాస్థులను ఒక్కొక్కరి కేసు డైరీని పరిశీలించి వారిపై వున్న రౌడీషీట్ ను తొలగించారు. నేరాలు పునరావృతం పరిణామాలు ఉంటాయని, తిరిగి రౌడీ షిట్ తెరుస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా రౌడీషీటర్లు, నేరస్తులు ఇబ్బంది పెడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అదేవిధంగా పబ్లిక్‌గా న్యూసెన్స్ చేసే అకతాయిల పట్ల కఠినంగా ఉండాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

## ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఎకౌంటుకు జమ చేయాలి

-తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తహసీల్దార్ కు వినతి.



వైరాసూర్యమేజర్ న్యూస్:వానాకాలం సీజన్లో రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి 50 రోజులు దాటిన నేటికీ రైతుల ఎకౌంటుకు డబ్బులు జమ చేయలేదని వెంటనే ధాన్యం డబ్బులు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గండగలపాడు రైతులు వైరా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వర్షాకాలం వ్యవసాయ సీజన్ లో రైతులు పండించిన దాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి 50 రోజులైనా డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కౌలు చెల్లించేందుకు వరి కోత యంత్రాలకు చెల్లించే డబ్బులు లేక మరోవైపు పెట్టుబడులకు తెచ్చిన అప్పులు, వడ్డీలు రైతులకు భారమై ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం డబ్బులు సకాలంలో చెల్లించటం లేదని అన్నారు, కొన్ని కుటుంబాలు నిత్యావసర సరుకులు, పిల్లలు స్కూల్ ఫీజు కూడా బాధ పడుతున్నారు అని వైరా మండలంలో సుమారు 18 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయి ఉందని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే మండలంలో రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు

తహశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా అధికారులు దృష్టి కి వెంటనే తీసుకువెళ్ళి ధాన్యం డబ్బులు రైతులు బ్యాంకు ఖాతాలకు జమ చేసే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు రైతులు కామినేని రవి చిత్తారు మురళి పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య,పొన్నెకెంటి కొండలరావు ,గోడ్ల లక్ష్మయ్య, బెజవాడ మల్లయ్య,అమరనేని వేణు, యనమద్ది రామకృష్ణ, ప్రేమ్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఫ్లై ఓవర్ నిర్మించాలి ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం ఖమ్మం తెలుగుదేశం నాయకులు



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ జనవరి 31 ఖమ్మం నగరంలో రద్దీ బాగా పెరగటం మూలంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చేటువంటి ప్రజలు తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నారని అందువలన పలు కూడళ్లలో ఫుట్ ఫ్లైవోవర్ వంతెనలను నిర్మించాలని ఖమ్మం నగర కమిషనర్ తెలుగుదేశం పార్టీ తరపున వినతి పత్రంఎన్టీఆర్ సర్కిల్ యందు కొత్త ఫ్లైవోర్ నిర్మాణం జరిగినట్లైతే ఇల్లందు కి, వైరా కి వెళ్లు వాహనాలతో సగం రద్దీ తగ్గుతుందని అలాగే సెంటర్, మయూరి సెంటర్, కాల్వ వొడ్డు బైపాస్ తదితర సెంటర్స్ లో రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని కావునా కాలినడక కోసం ఫ్లైవోవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని వారిని కోరనైనది కమిషనర్ స్పందించి పరిశీలిస్తామని హామీ ఇవ్వటం జరినగిది ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రధినిది చుండూరు రాజరాజేశ్వరి, గడిపూడి వెంకటేశ్వరరావు, పాలడుగు కృష్ణప్రసాద్, (ప్రగతి కోపరేటివ్ ఆటోనగర్ డైరక్టర్) పద్మ నాబుల నారాయణరావు, రాయల కోటేశ్వరరావు, కర్నాటి అశ్వనికుమార్, చావా రామారావు, నల్లమోతు సత్యనారాయణ, చావా అజయ్ పాల్గొన్నారు

## మేడేపల్లి సర్పంచ్ కు ఘనంగా సన్మానం



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:- పదవీ కాలం పూర్తైన సందర్భంగా మండల పరిదిలోని మేడేపల్లి సర్పంచ్ సామినేని రమేష్ ను ఘనంగా సన్మానించారు. గురువారం సర్పంచులు పదవీకాలం పూర్తవుతున్న నేపద్యంలో బుదవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలక మండలి వీడ్కోలు విరమణ సభను ఏర్పాటు చేయగా సభలో అయిదేళ్ల పదవీకాలంలో సర్పంచ్ అందించిన సేవలు, గ్రామంలో చేసిన పనులు. గ్రామాభివృద్ధి గురించి గుర్తుచేసుకున్నారు. ఈ టర్మ్ సర్పంచుల పాలనలో పల్లెప్రగతి. ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయనీ. కరోనా మహ్మారీ వీరి పదవీ కాలంలోనే వచ్చిందనీ ఆ సమయంలో సర్పంచుల సేవలు మరువలేనివని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సామినేని హరిప్రసాద్, తహసీల్దార్ వై. రామారావు, సొసైటీ అధ్యక్షుడు సామినేని వెంకటేశ్వర్లు ఎంపిడిఓ అశోక్, వైద్యాధికారి అరుణాదేవి, ఏఓ రాధ, ఏఈ రామారావు, ఏపిఎమ్ చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: మండలంలో వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా లచ్చగూడెం గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిఎల్ పేట గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు నృత్యాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, ప్రతి ఒక్కరూ ఇంజనీర్లుగా , డాక్టర్లుగా, లాయర్లుగా ఉన్నత స్థాయికిఎదగాలని, చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, కోరారు.మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ బ్రీటో, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, ఎంఈఓ జయరాజు, ఎస్సై బాదావత్ రవి, సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, స్వర్ణ నరేందర్, ఏ బ్లాక్ వేముల కృష్ణ ప్రసాద్, రైతుబంధు అధ్యక్షుడు మేడ ధర్మారావు, సర్పంచ్ బండ విజయ కుమారి, గిద్ద గిరి సత్యనారాయణ, మాళోత్ నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.



## జీపీలకు ప్రత్యేక అధికారుల నియామకం

### సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి జనవరి 31) మండలంలో 41 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. పంచాయతీల పాలక వర్గం పదవీ కాలం బుధవారంతో ముగియటంతో పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కాబోతుంది.ప్రత్యేక అధికారుల పాలన ఫిబ్రవరి 2 నుండి కాబోతుంది.ప్రతి పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమించారు. సంబంధించి గెజిటెడ్,నాన్ గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమితుల్కెనారు.పంచాయతీ ప్రత్యేక అధికారులుగా ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, డీటీ,ఎక్సైజ్ ఎస్సై, ఏవో, ఏఈలు,ఆర్ఐలు,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు,వివిధ శాఖల సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఏఈవోలు, ఐకేపీ సీసీలు, లైబ్రరియన్ లను నియమించారు. ప్రత్యేక అధికారుతో బుధవారం కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ వంకాయల సురేష్‌కుమార్‌లు సమావేశమైనారు. పంచాయతీల పాలనను కార్యదర్శులతో సమన్వయంతో నిర్వర్తించాలని కోరారు.





# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

- అనంతరం బాధితుల నుంచి వినతుల స్వీకరణ
- వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశం

కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళ్యాణలక్ష్మి పథకం కింద 43 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116ల చొప్పున చెక్కులను అందజేసినట్లు అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ చేపట్టి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామానికి చెందిన రైతులు 110 ఎకరాల్లో అంకుర్ వరి విత్తనాలు సాగుకు విత్తగా 60 రోజుల్లోనే ఈనిందని న్యాయం చేయాలని రైతులు మంత్రిని కోరగావ్యవసాయ శాఖ జెడి తో ఫోన్లో మాట్లాడారు. విచారణ చేసి కంపెనీపై చర్యలు తీసుకోవాలని రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని, నకిలీ, నాసిరకం విత్తనాలు ఇస్తే పిడి యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. సర్వే పరీక్ష ఉత్తీర్ణత పొందిన ప్రయివేటు సర్వేయర్లకు తగు పరీక్ష చేపట్టి, లైసెన్స్ ఇవ్వాలని జెడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ను మంత్రి ఆదేశించారు. సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తుదారులు రాగా సదరం క్యాంపు చేపట్టి వైకల్యం



ఉన్న వారికి సర్టిఫికెట్ అందజేయాలని మంత్రి సూచించారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామం చెరువు శిఖం, పట్టా భూముల సమస్యను సర్వే చేసి పరిష్కరించాలన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో ఖబరస్థాన్ కి ప్రహారి గోడ, 2 విద్యుత్ స్తంభాలు అవసరమున్నట్లు, వీటికై చర్యలు తీసుకోవాలన్నారు. 11కెవి, 22కెవిలకు షిఫ్టింగ్ నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. తిరుమలాయపాలెం మండలం కేశవాపురం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా కు సంబంధించి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, దేవాదాయ భూమి ఒక్క గజాన్ని వదిలే ప్రసక్తి లేదని, ఫెన్సింగ్, రక్షణ ఏర్పాట్లు చేసి, అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



అనంతరం తీర్థాల, కూసుమంచి శివాలయం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, త్రాగునీటికీ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జాతరలకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. గత జాతరల కంటే మంచిగా, ఎలాంటి లోతుపాట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామప్రసాద్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఎడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, వ్యవసాయ, విద్యుత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేసి కళాశాల లో సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు









ఖమ్మం సూర్య బ్యూరో ఖమ్మం ఆర్జేసి డిగ్రీ కళాశాల లో బుధవారం సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్ క్రైమ్ ఎస్ఐ రంజిత్ కుమార్ హాజరై



మాట్లాడారు. యువత సైబర్ నేరాల పై అవగాన కలిగి ఉండాలన్నారు. ఖమ్మం లో ఇప్పటివరకు మూడు వేల ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. ఇందులో 95 శాతం సరైన అవగాహన లేక 5 శాతం టెక్నికల్ గా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ముఖ్యం గా సోషల్ మీడియా, సోషల్ నెట్వర్కింగ్ తదితర సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. వ్యక్తిగత వివరాలను షేర్ చేయ వద్దని తెలిపారు. అదేవిదంగా వాట్సప్ వంటి సోషల్ నెట్వర్క్ వేదికల్లో ఎప్పటికప్పుడు నూతన వర్షన్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. అనంతరం కళాశాల అద్యాపకులు ఎస్ ఐ నీ ఘనం గా సన్మానించారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్ కు సమాచారం అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, ఇంచార్జీ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## క్యాలెండర్ ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం సూర్య ప్రతినిధి.** విశ్రాంత పోలీసు అధికారులు సిబ్బంది రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో ఆవిష్కరించారు రిటైర్డ్ అయిన వారు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని తెలిపారు కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ సోమయ్య నాగేశ్వరావు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతంతో చెరుకు కూలీ మృతి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** పొట్టకూటి కోసం చెరుకు కూలీ పనుల కోసం వచ్చి... మృత్యువు కు చేరుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అమ్మగూడెం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై చెరుకు కూలీ తెల్లవారు జామున మృతి చెందాడు. ఏపీలోని కాకినాడ జిల్లా సింగారం కు చెందిన సత్తిబాబు (50) తన బంధువులతో షుగర్ ఫ్యాక్టరీ కి చెరుకు నరికేందుకు మండలం కు వచ్చారు. బుధవారం ప్రమాదవశాత్తు గ్రామంలోని ఓ రైతు ఇంటి వద్ద విద్యుత్ తీగలు తగిలి కుప్పకూలిపోయాడు. సహచర కూలీలు గమనించి వెంటనే నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కాగా ఈ విషయం పై బంధువులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. దీంతో మృతదేహం ను ఏపీలోని తన సొంత గ్రామం కు తరలించారు.



## ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కర్రీ సదానందరావు

### ఫీల్డ్ అసిస్టెంట్ - వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక



**పెనుపల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఫీల్డ్ అసిస్టెంట్స్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పెనుబల్లి మండల వాసి కర్రీ సదానంద రావు నియమితులయ్యారు. ఖమ్మంలోని సంజీవరెడ్డి భవన్ లో మంగళవారం ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఐఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, ప్రధాన కార్యదర్శి జలీల్ సమక్షంలో ఖమ్మం జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్స్ వర్కర్స్ కమిటీని ఎన్నుకున్నారు. పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన కర్రీ సదానందరావుని ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి తోరగంటి సూర్యం, కోశాధికారిగా ధరావత్ మాన్సింగ్, కార్యదర్శులుగా వీర్య, కొండ జాను, శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కర్రీ సదానంద రావు కి పెనుబల్లి మండల ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కర్రీ సదా మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అధ్యక్ష పదవి తన బాధ్యతలను మరింత పెంచిందని తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అన్నివేళల ఫీల్డ్ అసిస్టెంట్లు, వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన ఐఎన్టియుసి పెద్దలకు, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్థిక ఇబ్బందులతో కౌలు రైతు ఆత్మహత్య

### దెబ్బతీసిన పత్తి,మిర్చి, మొక్కజొన్న పంటలు

### రూ.20 లక్షల వరకు అప్పులపాలైన వైనం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** తనకున్న ఆర ఎకరం పొలం తో పాటు... కౌలు కు తీసుకుని వివిధ రకాల పంటలు సాగు చేశాడు... నమ్మిన పంట నట్టేట ముంచింది. దిగుబడులు రాలే...తెచ్చిన పెట్టుబడులు మాత్రం కుప్పలు... తెప్పలు గా పెరుగుతున్నాయి. ఎటు చూసినా...బయటపడే అవకాశం కనిపించలేదు...కళ్ల ముందు చిన్న పిల్లలు, భార్య కనిపిస్తున్నప్పటికీ అప్పుల భారం ను మోయలేక..అదే పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్మ చేసుకున్నాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం గ్రామానికి చెందిన భూక్యా మంగ్యా (33) గ్రామంలో తనకు ఆర ఎకరం పొలం ఉంది. ఇటీవల గ్రామంలో దాదాపు 12 ఎకరాలను కౌలు కు తీసుకున్నాడు. అందులో పత్తి, మిర్చి,మొక్క జొన్న పంటలను సాగు చేశాడు. ఇటీవల మొక్కజొన్న తినేసింది. మిర్చి నాడు రెండు మార్లు వేయాల్సి వచ్చింది. పత్తి పంట దిగుబడి రాలేదు. ఈ పంటల కోసం అందిన కడకల్లా అప్పులు తెచ్చి సాగు కు పెట్టాడు. తీర పంటలు చేతికి రాకపోగా... తీవ్రంగా నష్టం వాటిల్లింది. ఇందుకోసం తెచ్చిన అప్పులు దాదాపు 20 లక్షల వరకు అప్పు కుప్పగా మారింది. దీంతో చేసేది లేక గత నాలుగు రోజుల క్రితం అదే పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నం చేశాడు. స్థానిక రైతులు చూసి ఖమ్మం వైద్యం కోసం తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతులకు భార్య ఇరువురు చిన్నారులు ఉన్నారు. మృతదేహంను సొసైటీ డైరెక్టర్ బుల్లినేని వెంకటేశ్వర్లు రావెళ్ళ కృష్ణారావు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబమును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



### వంగూరి భార్గవ్ కి కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండల లోని కొరట్లగూడెం గ్రామానికి చెందిన వంగూరి భార్గవికి కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,కొరట్లగూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి జిఎం కు సమ్మె నోటీస్ అందజేసిన జేఏసీ.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు పాల్గొనాలని కోరుతూ బుధవారం ఇల్లెందు సింగరేణి జిఎం జాన్ ఆనంద్ కు జేఏసీ నాయకులు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం రూ 26,వేలు చెల్లించాలని,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు పరచాలని,రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ,పారిశ్రామిక సమ్మె ను విజయవంతం చేయాలనికోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే పోరాటంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా కథలాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని విచ్ఛిన్నం చేసి ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను తిప్పి కొట్టాలని,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. హైపవర్ కమిటీ వేతనాలు,జీవో నెంబర్ 22 ప్రకారం కనీస వేతనాలను అమలు చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాపిత ఒకరోజు సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ యాకోబు షావలి, నజీర్, వెంకటనారాయణ,ఎస్ ఏ నబి, ఆలేటి కిరణ్, మూడు సంజు, సయ్యద్ హామీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడీఎస్, మండల విద్యాశాఖ అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన సీఐటీయూ



ఇల్లెందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె కు సంబందించిన సమ్మె నోటీసు ను ఐసీడీఎస్ సెక్టార్,మండల విద్యాశాఖ అధికారులకు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సమ్మె నోటీసు లుఅందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నేతలు మాట్లాడుతూ బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ ల నాయకులు ఈసం వెంకటమ్మ,సుల్తానా, కే మరియ, ఎస్ కే ఫాతిమా, రాంబాయి, ఆలేటి సంధ్య, యాకమ్మ,అరుణ,విజయ,సావిత్రి,కనకమ్మ, సావిత్రి తదితరులు ఎంఈఓ, ఐసిడీఎస్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.

## ఘనంగా సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు సన్మానం

–గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచిన సర్పంచ్ అభినందించిన గ్రామస్తులు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –మండల కేంద్రమైన బూర్గంపాడు గ్రామపంచాయతీనీ అభివృద్ధిలో ముందంజలో సర్పంచ్ సిరిపురం స్వప్న ఉంచారని పలువురు వక్తలు కొనియాడారు. మండల కేంద్రంలోని స్థానిక బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈవో సమ్మయ్య అధ్యక్షతన బుధవారం సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గ్రామపంచాయతీ నిధులను పాలకవర్గం సహకారంతో సక్రమంగా ఖర్చు చేశారని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లు కల్వర్టులు డ్రైనేజీ మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. కరోనా సమయంలో వరదల సమయంలో సర్పంచ్ సేవలు మరువ లేమని గుర్తు చేశారు. పాలకవర్గ సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి జరిగిందని అన్నారు. అనంతరం పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ తమ పాలకవర్గం హయాంలో గ్రామంలో మంచి పనులు చేశామని సర్పంచ్ తో తమకు ఎటువంటి విభేదాలు లేకుండా సమన్వయంతో సమిష్టిగా అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ సిరిపూర్ స్వప్న మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పదవీకాలంలో తాను అభివృద్ధి పనులకు పాలకవర్గం సహకారం గ్రామస్తుల సహకారం వలనే సాధ్యమైందని అన్నారు కరోనా సమయంలో గ్రామపంచాయతీ సిబ్బంది ,ఈవో మండల అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో హెల్త్ డిపార్ట్మెంట్ వారు చేసిన సేవలు వలనే తమకు మంచి పేరు వచ్చిందని అన్నారు. వరదల సమయంలోనూ పారిశుద్ధ పనుల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది త్వరితగతిన పూర్తి చేయడం వల్లనే మంచి ఫలితాన్ని సాధించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్ ఎంపీ ఓ సునీల్ శర్మ పి ఆర్ ఏ ఈ వెంకటేశ్వరరావు వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ధర్మయ్య షౌకత్ అలీ హేమంత్ అప్పలనాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ అడ్వకేట్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం మహిళా బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి , డాక్టర్ విష్ణు , పట్టణ అధ్యక్షులు మంద నాగరాజు, రాజు దాసరి సాంబ బి ఎస్ పి నాయకులు కేశపాక వెంకటరమణ టిఆర్ఎస్ నాయకులు భూపల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3న భద్రాచలంలో నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

– ానున్నా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత ,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ ):ః త్వరలో జరగనున్న మహబూబాద్ పార్లమెంటరీ ఎన్నికల కు సంబంధించి భద్రాచలం లో నిర్వహించబోయే బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సన్నాహక సమావేశమునకు భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు కదలి రావాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు.బుధవారం భద్రాచలం చర్ల రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం ఏర్పాటు జరిగినది.. బుధవారం జరిగిన సమావేశమునకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఫిబ్రవరి మూడవ తేదీ న జరగనున్న భద్రాచలం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సన్నా హక సమావేశమునకు తన్నీరు హరీష్ రావు ఎమ్మెల్యే ,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలతో కవిత, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని,కనుక నియోజకవర్గంలో గల ఐదు మండలాల నుండి అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, ఉదయం 10 గంటలకు భద్రాచలం చర్ల రోడ్డులో గల కేకే ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబోయే సమావేశమునకు హాజరుకావాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ భద్రాచలం మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు, వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు, భద్రాచలం మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్ ,జాయింట్ సెక్రెటరీ బంబోతుల రాజీవ్, మండల నాయకులు అకోజు సునీల్ , రాజు, శ్రీనివాస్ ,నాగేంద్రబాబు, చర్ల మండల నాయకులు కాపుల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో పాయంకు ఘన సన్మానం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను బుధవారం మణుగూరు పట్టణంలోని ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలోని వివిధ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఆయన తక్షణమే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు, ఇల్లందుల నరసింహులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )– లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక వాక్సినేషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది..వివిధ రకాల వ్యాధుల నుంచి రుగ్మతల నుంచి రక్షించడంతోపాటు పిల్లలకు వయస్సు రీత్యా వచ్చే వ్యాధులను కూడా అరికట్టేందుకు ఈ వ్యాక్సిన్లు ప్రయోజనకారిగా ఉంటాయని చాతకొండ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కె. నూరి మెహరునీసా చెప్పారు.లిప్రసి తోపాటు ఇమ్యునైజేషన్ ఇమ్యునైజేషన్ గురించి అవగాహన కల్పించారు. ఇందిరా నగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్కూల్ హెడ్ మాస్టర్ ఎం. జ్యోతి రాణి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, హెల్త్ సూపర్వైజర్ చిట్టెమ్మ, ఏఎన్ఎంలు సత్యవతి, జ్యోతి, ఆశా వర్కర్ ఝాన్సీ పాల్గొన్నారు.



# కోర్టు వివాదంలో ఉన్న స్థలంను పరిశీలించిన ఆర్డిఓ శిరీష



చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )– చుంచుపల్లి మండలంలోని నందా తండా గ్రామపంచాయతీ పరిధిలో గల వివాద స్థలం కర్రీ కోటేశ్వరరావు మాలోతి శ్రీను ఇద్దరి మధ్య వివాదంలో ఉన్న స్థలంకు సంబంధించినటువంటి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు విచారణ లో ఉన్న 5716/2013 మరియు 7106/ 2014 కర్రీ కోటేశ్వరరావు , మలోత్ శ్రీను కె అన్నపూర్ణ మర్రిపాటి వెంకట నరసింహారావు మొదలగు వారి సంబంధించిన 14 ఎకరాలు 8 కుంటల వివాద స్థల%శీ% నందు హైకోర్టులో వ్యాజం నడుస్తున్నందున హైకోర్టు వారు ఆదేశించిన నేపథ్యంలో కలెక్టర్ ఈ కేసుని స్వయంగా పరిశీలన చేసి సంక్షిప్త నివేదికను సమర్పించవలసిందిగా కోరడం జరిగింది . దానిలో భాగంగా జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం వారు జిల్లా పంచాయతీ అధికారి భద్రాద్రి కొత్తగూడెం, రెవెన్యూ డివిజన్ అధికారిని



కొత్తగూడెం అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి ల్యాండ్స్ అండ్ సర్వే డిపార్ట్మెంట్ వారు తాసిల్దార్ చుంచుపల్లి వారిని సంయుక్తంగా అట్టి ప్రదేశాన్ని సందర్శించి సంక్షిప్తంగా నివేదికను సమర్పించవలసినదిగా ఆదేశించిన నేపథ్యంలో నేడు అట్టి స్థలమునకు రెవెన్యూ డివిజన్ అధికారిని శిరీష నేతృత్వంలో తాసిల్దార్ చుంచుపల్లి పీ కృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ కుసుమ ,ల్యాండ్ , సర్వే డిపార్ట్మెంట్ వారు మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, సర్వేయర్ ఆర్ ఐ గనియ, పంచాయతీ కార్యదర్శులు నందా తండా జే.రవికుమార్, సత్యనారాయణ మదార్ బాష , రఘు,డి హనుమంతరావు ,కె కార్తిక్ అందరు కూడా అట్టి ప్రదేశాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించి రేపటి నుంచి ఇంటింటి ల్యాండ్ సర్వే నెంబర్ ప్రకారం ఇంటింటికి తిరుగుతూ గురువారం మొత్తం సర్వే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానికులు అందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొని పలు వివారాలు ఇచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కొత్తగూడెం రాజీవ్ కుమార్ ఆదేశానుసారం ఎం పి ఓ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లు , గుమస్తాలు అందరూ పాల్గొని ఇంటింటి సర్వే కార్యక్రమానికి సిద్ధంగా ఉన్నారు .

# కొత్తగూడెం ఏరియా జనవరి నెల ఉత్పత్తి వివరాలు వెల్లడించి న జి ఎం




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియా 2023-2024 ఆర్థిక సంవత్సరం జనవరి నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 11.19లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 11.55లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 103% ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది అని ఏరియా జీఎం ఎం. షాలెం రాజు తెలిపారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జనవరి వరకు 103.75 లక్షల టన్నులకు గాను 112.88 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 109 శాతం ఉత్పత్తి లక్ష్యం సాధించామని, రోడ్డు, రైల్ ద్వారా 12.96 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినద ని తెలిపారు. అదే విధంగా 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జనవరి వరకు 128.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినదని తెలియజేసారు.సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదరులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం



11 ఏరియాలలో మాల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. అందులో బాగంగా కొత్తగూడెం ఏరియాకు మాల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఈ నెల 5 వ తేదీ నుండి 10 వరకు 1%ర% షిఫ్ట్ , 2%అ౧% షిఫ్ట్ ప్రారంభ సమయాలలో 30 నుండి 40 నిమిషాల సమయ వ్యవధిలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. అలాగే ఇప్పటి వరకు 582 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినధని తెలిపారు. 60 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినద న్నారు. రూ 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ ని కొత్తగూడెం ఏరియా 365 దరఖాస్తులకు గాను 324మంది 2023-24 సంవత్సరమునకు గాను చెల్లింపు చెల్లించడం జరిగిందని ఇంకా 41 మందికి సరైన పత్రాలు సమర్పించినచో చెల్లింపు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది పదవి విరమణ, బోర్డు మెడికల్, మరణించిన 169 మంది ఉద్యోగులకు గ్రాట్యుటీ 87 మందికి చెల్లించడం జరిగిందని మిగిలిన 84 ఉద్యోగులకు, వారి వారసులకు డెపెండెంట్ ఎంప్లాయ్మెంట్ ప్రాసెస్ లో ఉన్నందువలన, క్వార్టర్ కాళీ చేయకపోవడం వలన గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేయలేక పోయామని క్వార్టర్ కాళీ చేసిన వెంటనే గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేస్తామన్నారు. అలాగే సిఎంపిఎఫ్ అమౌంట్ అందరికీ (169) చెల్లించామన్నారు. విడో పెన్షన్ 86 క్లైమ్స్ అన్ని క్లియర్ చేశామమని ఎస్ఎల్పి/ఎస్ఎల్ఐ 135 మందికి, టైమ్ రాటెడ్ వేకెన్సీ 26 మందికి క్యాడర్ స్కీమ్ 64 మందికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జివి కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవ రావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, ఏజెంట్ పివికే.5ఇంక్లైన్ బి. రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికెటిసి శ్రీ రమేష్, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ డి. రమణ రెడ్డి, డివై పిఎం ఎం. శ్రవణ్ కుమార్, సీనియర్ పిఓ మజ్జి మురళి, సింగరేణి సేవ సమితి కొ ఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# పంప్ ఆపరేటర్ ప్రమోషన్ కల్పించాలి

- జీ.ఎంకి వినతిపత్రం అందజేసిన సీఐటీయూ





కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సివిల్ డిపార్ట్మెంట్ లో యాక్టింగ్ పంప్ ఆపరేటర్స్ గా పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లకు ప్రమోషన్ ఇవ్వాలని జనరల్ మేనేజర్ (పర్సనల్, ఐ.ఆర్ ) హనుమంతరావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెంరాజులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, వై. వెంకటేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సివిల్ డిపార్ట్మెంట్ లో జనరల్ మజ్దూర్ లు వాల్వ్ ఆపరేటర్గా యాక్టింగ్ చేయాలని , వాల్వ్ ఆపరేటర్ పంప్ ఆపరేటర్ గా యాక్టింగ్ చేసిన తర్వాత పంప్ ఆపరేటర్ ప్రమోషన్ తీసుకోవాలని సిస్టం ఉందని అలా అయితే వాల్ ఆపరేటర్ పంప్ చేయించే బాధ్యత యాజమాన్యం చేయకపోవడం వల్ల జనరల్ మజ్దూర్ లు పంప్ యాక్టింగ్ చేశారన్నారు. వాల్వ్ ఆపరేటర్స్ యాజమాన్యానికి మాకు ఇష్టం లేదని వ్రాతపూర్వకంగా వారు వ్రాసి ఇచ్చిన నేపథ్యంలో జనరల్ మజ్దూర్ లు కొన్ని సంవత్సరాలుగా పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్నారన్నారు. కాబట్టి వారికి ప్రమాషన్ ఇవ్వాలని సీఐటీయూ నేతలు కోరగా యాజమాన్యం సానుకూలంగా స్పందించిదని అన్నారు. అందుకు వీరికి అన్యాయం జరుగకుండా ప్రమోషన్ ఇచ్చే విధంగా చర్యలు చేపడతామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.వి. లక్ష్మీనారాయణ, ప్రదీప్ పాల్గొన్నారు.

# టిబిజికేఎస్ రీజనల్ సెక్రటరీ కూసనకు ఘన సన్మానం

కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని పివికే గని బి రిలే కోల్ కట్టర్స్ ఆధ్వర్యంలో రిటైర్డ్ టిబిజికేఎస్ రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రయ్య, సత్యనారయణ కోల్ కట్టర్, హరి సింగ్ కోల్ కట్టర్ లను గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు కూసన చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్మిక నాయకుడిగా నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేశారన్నారు. వారి శేష జీవితం ప్రశాంతంగా ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గని అండర్ మేనేజర్లు అరుణ్, శ్రావణ్, అంకెం రాజయ్య, ఏస్ నాగేశ్వర రావు,వేకటేశ్వర్లు,ఆరే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కోర్టులో సమీక్ష సమావేశం



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ బుధవారం పోలీసు అధికారులతో సబ్ డివిజన్ల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా పెండింగ్ కేసులలో భారత శిక్షాస్మృతి, ఫోక్సో కేసులు, గంజాయి కేసులలో అరెస్టు వారంట్లు అమలుపరచాలని, అరెస్ట్ వారెంట్లు అమలు కాని కేసులలో వారి జమానతు దారులకు నోటీసు లివ్వాలని, అప్పటికి హాజరుకానిచో జామీనుదార్లను అరెస్ట్ చేయాలన్నారు. అలాగే చెక్కు బౌన్స్ కేసులలో వారంటు అమలు పరచడం లేదని పోలీసులకు సంబంధం లేనప్పటికిని కోర్టులు ఇచ్చిన వారంటులను అమలుపరచాల్సిందిగా ఆదేశించారు. సెషన్స్ కేసులలో షెడ్యూల్ ఇచ్చిన ప్రకారం సాక్షులను ప్రవేశపెట్టాలని కేసులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకో వాలని పోలీసు



అధికారులను ఆదేశించారు. సబ్ డివిజన్ల వారీగా, పోలీస్ స్టేషన్ల వారీగా ప్రతి కేసు వాటి వివరాలు తెలిపి , త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మణుగూరు కోర్టు రెన్యువేషన్ పనుల గురించి ఎస్టిమేషన్ త్వరితగతిన సబ్మిట్ చేయాలని, జ్యూయనల్ కోర్టు గురించి, క్రితం సాంక్షన్ అయిన 60 లక్షల ఎస్టిమేషన్ పంపా లని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి, ఎమ్.శ్యామ్ శ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎ.సుచరిత,భద్రాచలం ఏ ఎస్ పి పంకజ్ పరితోజ్, డి సి ఆర్ బి, డి ఎస్ పి మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, , ఇల్లందు డిఎస్పి రమణమూర్తి, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు , ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ బి.సురేష్, పోలీస్ స్టేషన్ల వారిగా సర్కిల్ ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు కోర్టు కానిస్టేబుల్స్, లైజాన్ ఆఫీసర్లు ఎన్. వీరబాబు, ఎం హరి గోపాల్ లు తదితరులు హాజరయ్యారు.

## పెయింటర్స్ అసోసియేషన్ కార్మికులను ప్రజలు ఆదరించాలి



టేకులపల్లి,సూర్య (మేజర్న్యూస్)– బిల్డింగ్ పెయింటర్స్ అసోసియేషన్ కార్మికులను ప్రజలు ఆదరించాలని ఆ కమిటీ అధ్యక్షుడు బండారి శ్రీను అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అసోసియేషన్ బిల్డింగ్ పెయింటర్స్ కమిటీ అధ్యక్షుడిగా బండారి శ్రీను, ఉపాధ్యక్షులుగా గారే పృథ్వి, ప్రధాన కార్యదర్శిగా పోలే పొంగు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులుగా భూక్య లక్ష్మణ్ నాయక్, సలహాదారులుగా బావ్ సింగ్, దయాకర్, కమలాకర్, కార్యదర్శిలుగా ప్రసాద్, నవీన్, వెంకన్న, పోలె పొంగు వెంకన్న, నరసింహారావు, శంకర్, సభ్యులుగా శ్రీనివాస్, కోటేష్, సత్యనారాయణ, అన్వేష్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## చిన్నారులను లాలించిన వైద్యులు..

**–వ్యాక్సిన్ల ప్రాముఖ్యత వివరించిన పిహెచ్సి వైద్యులు..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మహిళలు ఏ ఉన్నత స్థాయిలో ఉన్న చిన్నారులపై ప్రేమను చూపించడంలో ఎవరికి సాటి రారు. అలాంటి సన్నివేశం మండలం లో జరిగింది. మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం చిన్నారులకు వాక్సినేషన్ జరిగింది. అందులో భాగంగా పిహెచ్సి పరిధిలో ఉన్న చిన్నారులను వ్యాక్సినేషన్ కి తీసుకువచ్చారు ఎర్రగుంట గ్రామానికి చెందిన ఓ మహిళ కవల పిల్లలను తీసుకువచ్చి వ్యాక్సిన్ వెయ్యమనడంతో వైద్యురాలు ప్రియాంక, తన్మై ఇద్దరూ వైద్య వృత్తిని మరవకుండా తల్లి ప్రేమను చూపుతూ ఆ ఇద్దరు పిల్లలను లాలిచ్చి సరదాగా వారితో గడిపారు. వైద్యులు ఇద్దరు మహిళల అవటంతో ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ఒకరు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ మారు మూల గ్రామాల్లో సేవ చేస్తుంటే, మరొకరు వైద్యశాలలో అందుబాటులో ఉంటూ రోగులను పరీక్షిస్తూ ఔషధాలు అందిస్తూ సేవ చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ఇద్దరు వైద్యులు చేసే సేవను చూసి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన నుండి పిల్లలకు ఐదు సంవత్సరాలు వచ్చేవరకు వైద్యుల సలహాల మేరకు తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయించాలని, వ్యాక్సిన్లు వేయించడం వలన చిన్నారులకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడంతోపాటు ప్రాణాంతకమైన వ్యాధుల నుండి పిల్లలను కాపాడుకోవచ్చని తెలిపారు.

## ఛత్తీస్ ఘడ్ దంతెవాడ లో మావోయిస్టుల భారీ సొరంగాలు

చర్ల,సూర్య (మేజర్ న్యూస్) – మావోయిస్టులు అడవుల్ని నివాసంగా చేసుకొని పోరాడే విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా ఛత్తీస్ ఘడ్ దంతెవాడ అడవుల్లో వారు ఏకంగా భారీ సొరంగాలు ఏర్పాట్లు చేసుకున్నారు.భద్రతా బలగాలు మావోయిస్టుల సొరంగాలను తాజాగా గుర్తించాయి.ఒక మనిషి నడిచే వెళ్లే అంత వెడల్పుతో అక్కడక్కడ గాలి, వెలుతురు కోసం తెరచి ఉంచిన ఈ సొరంగాల వీడియో లను భద్రతా బలగాలు విడుదల చేశాయి.





## అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి



**–భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్....**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):ు భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో టింగ్ హాల్ లో దేవాదాయ, రెవిన్యూ, రోడ్డు ట్రాన్స్ పోర్ట్, ఎక్సైజ్, ట్రాఫిక్ పోలీస్, ఆర్ అండ్ బి గ్రామపంచాయతీ అన్నిశాఖలతో ఏఎస్పి పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి రానున్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి తీసుకోవలసిన జాగ్రత్త లు,సలహాలు , సూచనల పై అన్ని ప్రభుత్వ అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం దేవస్థానమునకు విచ్చేయుచున్న భక్తులకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయుట, రోడ్డు స్థలాల ఆక్రమణ తొలగించుట, ట్రాఫిక్ సమస్యలను అధిగమించుట, గుడి చుట్టూ 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులను తొలగించాలన్నారు. ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ , నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ప్రైవేటు లాడ్జిలు షాపులు, హాస్పటల్ వారు తమ స్వతహాగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. టాయిలెట్స్, బాతింగ్ స్టాల్, మహిళలు బట్టలు మార్చుకోవడానికి షెడ్ లు , కరకట్ట వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు లేని లాడ్జిలను మూసివేయాలని , పశువుల అక్రమ రవాణా నిరోధించి గోషాలను ఏర్పాటు చేయాలని, ఉబి రోడ్డు, మసీదు రోడ్, ఓల్డ్ వెజ్ మార్కెట్, ఓల్డ్ ఎల్ఐసి, రాజవీది లలో పగటిపూట ట్రాన్స్పోర్ట్ వెహికల్ రాకుండా నిరోధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రహిమునిస్తా బేగం, ఎం వి ఐ తిరుపతి , గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఆర్ అండ్ బి, డి ఈ హరిలాల్ , టెంపుల్ ఈ ఈ రవీంద్ర నాథ్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఎల్ అండ్ ఓ ఎస్ఐ మధు ప్రసాద్, పి వి ఎన్ రావు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం “చలో ఢిల్లీ”

**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొన్నం.ఉపేందర్ నాయుడు.**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం “చలో ఢిల్లీ” కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు –భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొన్నం .ఉపేందర్ నాయుడు తెలిపారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7, 8 ,9 తేదీల్లో న్యూఢిల్లీలోని “జంతర్ మంతర్” వద్ద మహాధర్నా కార్యక్రమం చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని “చలో ఢిల్లీ” అనే పేరుతో బ్రోచర్ను ఉపేందర్ నాయుడు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పొన్నం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన, మహిళా రిజర్వేషన్లో ఓబీసీ మహిళలకు సబ్కోట,విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 50% రిజర్వేషన్ల సాధన కోసం పోరాడతామన్నారు.బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ల, బిసి విద్యార్థులకు 100% ఫీజు రీయింబర్స్మెంట్ , జాతీయస్థాయి ఓబీసీ సబ్ ప్లాన్ సాధన కోసం కృషి చేస్తామన్నారు.దక్షిణ భారత అయోధ్య భద్రాచల రాముడు నుంచి యావత్ భారతదేశం అయోధ్య రాముడి వరకు వారి దీవెనలు ఆశీస్సులు తమ పై ఉన్నాయని మహాధర్నా లో తమ హక్కులని 100% నెరవేరాలని కోరినాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు, ఖమ్మం అర్బన్ బీసీ నాయకులు మేకల సుబ్బారావు, ముదిగొండ బీసీ నాయకులు గాదె నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ మహాదర్నా విజయవంతం చేయాలని కోరారు

